Deccan Development Society

Millet Network of India

Flat No.101, Kishan Residency, Street No 5, Begumpet, Hyderabad - 500016. Telangana, India.
Tel :+91-40-27764577 / 27764744 E-mail: ddshyderabad@gmail.com, milletindia@gmail.com
Visit us at : www.ddsindia.com, www.milletindia.org

## పత్రికా ప్రకటన

**31, మే 2018**

చిరుధాన్యాల సాగును ఈ దేశంలోని మహిళా రైతన్న చల్లని నీడలో సురక్షితంగా ఉన్న పంటగా గుర్తించాలని చిరుధాన్యాల చెల్లెండ్ల సమాఖ్య సభ్య మహిళా రైతులు డిమాండ్ చేస్తున్నారు. చిరుధాన్యాల సాగు వల్ల పేద ప్రజలకు ఆహారాన్ని, పోషక విలువలను, జీవనోపాధులను అందించడమే కాకుండా అనిశ్చిత నేటి వాతావరణ పరిస్థితులలో పర్యావరణ భద్రత వంటి బహుముఖ ప్రయోజనాలు కలుగుతాయి.

జీవవైవిధ్యానికి కూడా భరోసా ఇచ్చే చిరుధాన్యాలను సాగుచేస్తున్న చిన్నకారు మహిళా రైతులు అఖిల భారత చిరుధాన్యాల చెల్లెండ్ల సమాఖ్య నిర్వహణలో మే 23-24, 2018 తేదీల్లో మేఘాలయలోని షిల్లాంగ్‌లో మొట్టమొదటి జాతీయ స్థాయి సదస్సును నిర్వహించుకున్నారు. ఈ సమాఖ్యకు ఇటీవలే రాష్ట్రపతి చేతుల మీదుగా నారీ శక్తి పురస్కారం లభించిన విషయాన్ని ఈ సమయంలో గుర్తుచేసుకోవాలి.

'దేశంలోని లక్షలాది చిన్నకారు మహిళా రైతన్నల చేతిలో సురక్షితంగా కొనసాగుతున్న జీవవైవిధ్యంతో కూడిన సంప్రదాయక సేద్య విధానాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిచ్చి పూర్తి స్థాయిలో సహాకారం అందించాలి. ' అని చిరుధాన్యాల చెల్లెండ్లు కోరుతున్నారు.

' ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థలో చిరుధాన్యాలకు అత్యధిక ప్రాముఖ్యాన్ని ఇవ్వాలి. అప్పుడే ప్రపంచంలోనే పోషకాహార లోపం సమస్య తీవ్రంగా ఉన్న దేశాల్లో 177వ స్థానంలో నిలిచిన అపఖ్యాతి నుండి దేశం బయటపడగలుగుతుంది. ' అనేది చిరుధాన్యాల చెల్లెండ్ల ఉమ్మడి తీర్మానంలోని మరో ముఖ్యమైన డిమాండ్.

పిల్లల ఆరోగ్యం విషయంలో దేశవ్యాప్తంగా ఉన్న తల్లులు, మహిళల ఆందోళనను గుర్తించి, మహిళా, పిల్లల అభివృద్ధి పథకంలోనూ, పాఠశాలల్లో విద్యార్థుల కోసం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలోనూ చిరుధాన్యాలతో చేసిన ఆహారానికి ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వాలి. అప్పుడే పూర్తి ఆరోగ్యంతో కూడిన యువతరాన్ని చూడగలం.

చిరుధాన్యాలను సాగు చేస్తున్న మహిళా రైతులకు మద్దతు అందించేందుకు ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాల్సి ఉంది. అవి ...

ఏ. చిరుధాన్యాల శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసుకునేందుకు మహిళా రైతుల బృందాలకు తగిన ప్రోత్సాహం ఇవ్వాలి.

బి. మహిళా రైతులకు అందుబాటులో ఉండేలా మహిళల నిర్వహణలోనే కమ్యూనిటీ ఆధారిత చిరుధాన్యాల సేకరణ కేంద్రాలను ఏర్పాటుచేయాలి.

సి. జాతీయ ఉపాధి హామీ పథకంలో చిరుధాన్యాల సాగును చేర్చాలి.

మహిళల ఆధ్వర్యంలో సురక్షితంగా ఉన్న చిరుధాన్యాల సేద్య సంప్రదాయక విధానాలపై విస్తృత పరిశోధనలకు ప్రోత్సాహం ఇవ్వాలని చిరుధాన్యాల చెల్లెండ్ల సమాఖ్య కోరుతున్నది.

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చి తన సమయాన్ని, పరిశోధనలను జన్యు మార్పిడి విషయమై కేంద్రీకరిస్తోంది. ఇందుకు బదులుగా జాతీయ సంపదగా మహిళల వద్ద భద్రంగా ఉన్న చిరుధాన్యాల సేద్యంలోని అమూల్యమైన సంప్రదాయక పరిజ్ఞానంవైపు మళ్లించాలని సమాఖ్య కోరుతున్నది.

అంతే కాకుండా దేశంలోని ఇతర వ్యవసాయ పరిశోధనా సంస్థలు కూడా తమ పరిశోధనల్లో చిరుధాన్యాల సేద్యం, పర్యావరణ ప్రయోజనాలకు చోటు కల్పిస్తే మంచిదని చిరుధాన్యాల చెల్లెండ్ల సమాఖ్య కోరుతోంది. చివరిగా, చిరుధాన్యాల సేద్యంలో మహిళా రైతుల విశేష కృషికి గుర్తింపుగా వారికి పురస్కారాలు అందించడంపై సంతోషం వ్యక్తం చేస్తూ, సమాఖ్య డిమాండ్లను అంగీకరించడమే వారికి మరింత గౌరవాన్ని ఇస్తుందని గుర్తుచేసింది.

దయచేసి జతపరచిన చిరుధాన్యాల చెల్లెండ్ల సమాఖ్య ఉమియం తీర్మానం చూడండి.

సవినయంగా

పి.వి. సతీష్

నేషనల్ కన్వీనర్

చిరుధాన్యాల చెల్లెండ్ల జాతీయ సమాఖ్య